# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 09-010-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:210 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## రాష్ట్రానికి 'రైడెన్'...

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతికి కొత్త ఊపునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుల ఆకర్షణలో కీలక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 11వ సమావేశంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఒక్క సమావేశంలోనే ఏకంగా రూ.1.14 లక్షల కోట్ల విలువైన 30కి పైగా భారీ ప్రాజెక్టులకు మండలి ఆమోదముద్ర వేసింది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై
# వ్యతిరేకత ఉంది

### ఉప ఎన్నికలపై కేటీఆర్, హరీశ్ రావు దిశానిర్దేశనం

- ఎన్నికల ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని సూచన
- జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రభుత్వానికి చెక్ పడుతుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు



**హైదరాబాద్,అక్టోబర్08, (నిజం చెపుతాం)**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందినప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయగలమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కేటీఆర్, హరీశ్ రావు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని అన్నారు. దీనిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎవరికి అప్పగించిన పనులకు వారు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని తెలిపారు. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు చేపట్టాలని అన్నారు. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని ఆకాంక్షించారు. ప్రచారం చివరి దశలో రోడ్డు షోలు నిర్వహించాలని నిర్ణయించారు.




## విశ్వవిద్యాలయం ఏర్పాటు
# సంతోషదాయకం

- సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం లోగోను ఆవిష్కరించిన కేంద్ర మంత్రులు
- తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఛత్తీసగఢ్ సరిహద్దుల్లోని గిరిజనులకు ఇది విద్యా కేంద్రంగా నిలవనుందన్న కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్08,(నిజం చెపుతాం)**
తెలంగాణ గిరిజన సంప్రదాయాలకు నూతన ఒరవడి తెచ్చేలా సమ్మక్క-సారక్క పేరుతో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం స్థాపన కల నిజమవుతోంది. కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, జి. కిషన్‌రెడ్డి న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విశ్వవిద్యాలయానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా వారి పేరుతో విశ్వవిద్యాలయం ఏర్పాటు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ విశ్వవిద్యాలయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భూమిని కేటాయించినట్లు వెల్లడించిన ఆయన, భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కోరినట్టు తెలిపారు. ఈ విశ్వవిద్యాలయ స్థాపనలో సహకరించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## బాణసంచా ఫ్యాక్టరీలో
# పేలుడు

### కోనసీమ జిల్లాలో ఆరుగురి దుర్మరణం

**అమరావతి,అక్టోబర్08,(నిజం చెపుతాం)**
ఆంధ్రప్రదేశ్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదం ధాటికి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ దుర్ఘటనలో ఆరుగురు కార్మికులు సజీవదహనమయ్యారు.మరికొందరు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## ఆఫ్రికా దేశాల నుంచి భారత్‌కు
# మరికొన్ని చిరుతలు

**నమీబియా నుంచి నాలుగు, బోట్స్‌వానా నుంచి నాలుగు చీతాలు**

దేశంలో చిరుతల పునరావాసానికి చేపట్టిన 'ప్రాజెక్టు చీతా' మరో కీలక దశలోకి ప్రవేశిస్తోంది. చిరుతల సంఖ్యను మరింతగా పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో ఎనిమిది చీతాలను భారత్‌కు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందులో నాలుగు చీతాలను నమీబియా నుంచి, మరో నాలుగు చీతాలను బోట్స్‌వానా నుంచి తీసుకురానున్నట్లు అటవీశాఖ వర్గాలు తెలిపాయి.



## అమెరికాకు భారత
# విద్యార్థులు దూరం

**ఆగస్టులో 44.5 శాతం తక్కువగా జారీ అయిన స్టూడెంట్ వీసాలు**

ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాలనుకుంటున్న భారతీయ విద్యార్థులకు ఆ దేశం గట్టి షాక్ ఇచ్చింది. ఈ ఏడాది ఆగస్టులో భారతీయ విద్యార్థులకు జారీ చేసే వీసాల సంఖ్యను భారీగా తగ్గించింది. గతేడాదితో పోలిస్తే ఏకంగా 44.5 శాతం తక్కువ వీసాలు మంజూరు చేయడంతో అమెరికాలో చదువుకోవాలన్న ఎందరో విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది.






## భారతీయ పండుగ
# దీపావళి

- దీపావళిని అధికారిక సెలవు దినంగా ప్రకటించిన కాలిఫోర్నియా
- తాజాగా ప్రకటన జారీ చేసిన గవర్నర్ న్యూసమ్

**అక్టోబర్08,(నిజం చెపుతాం)**
భారతీయ పండుగల్లో అత్యంత ముఖ్యమైన దీపావళికి అంతర్జాతీయంగా మరో విశిష్ట గౌరవం లభించింది. ఈ పండుగ భారతదేశంతో పాటు విదేశాల్లోనూ విశేష ప్రాచుర్యం పొందింది. దీపావళి పండుగ సమీపిస్తున్న తరుణంలో అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం దీనిని అధికారిక సెలవు దినంగా ప్రకటించింది. ఈ మేరకు కాలిఫోర్నియా గవర్నర్ న్యూసమ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

## కన్నడ బిగ్ బాస్ హౌస్ మూసివేత

- బిగ్ బాస్ కన్నడ స్టూడియోను సీల్ చేసిన కర్ణాటక ప్రభుత్వం
- ఇది నటుడు సుదీప్‌ను లక్ష్యంగా చేసుకున్న చర్యేనన్న బీజేపీ నేత నారాయణస్వామి



ప్రముఖ రియాలిటీ షో 'బిగ్ బాస్' స్టూడియోను కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూసివేయడం చేయడం తీవ్ర రాజకీయ దుమారానికి దారి తీసింది. కన్నడ సూపర్ స్టార్, బిగ్ బాస్ హోస్ట్ కిచ్చా సుదీప్‌ను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకునేందుకే ఈ చర్యకు పాల్పడ్డారని కర్ణాటక బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది.ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారని విమర్శించింది.

## జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తా

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీకి సిద్ధమన్న బీజేపీ నేత మాధవీలత
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలతో ప్రజలు నష్టపోయారని ఆరోపణ



తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారిన జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల బరిలో నిలిచేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు బీజేపీ నాయకురాలు మాధవీలత ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం అవకాశం ఇస్తే ఎన్నికల యుద్ధానికి తాను సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆమె, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు.



## ప్రతి ఒక్కరూ 'స్వదేశీ' మంత్రాన్ని
# పాటించాలి

**దేశీని మంత్రాన్ని స్వీకరించండి, దేశాన్ని బలోపేతం చేయండి: ప్రధాని మోదీ**

### నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన ప్రధాని మోదీ

- దేశీయ వస్తువుల వాడకంతోనే అభివృద్ధి, ఉద్యోగాల కల్పన సాధ్యమని స్పష్టం
- ముంబై ఉగ్రదాడి తర్వాత యూపీఏ ప్రభుత్వం బలహీనంగా వ్యవహరించిందని విమర్శ
- మహారాష్ట్రలో అఘాడీ ప్రభుత్వం అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేసిందని ఆరోపణ

**హైదరాబాద్,అక్టోబర్08,(నిజం చెపుతాం)**
దేశ ప్రజలు 'స్వదేశీ'ని స్వీకరించి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బుధవారం నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయంమొదటి దశను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. స్వదేశీ వస్తువుల వాడకం వల్ల దేశంలో అభివృద్ధి వేగవంతం అవ్వడమే కాకుండా, యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు."ప్రతి ఒక్కరూ గర్వంగా 'స్వదేశీ' అని చెప్పాలి. ఇది ప్రతి పౌరుడికి, మార్కెట్‌కు ఒక మంత్రంలా మారాలి. ప్రజలు దేశీయ వస్తువులను కొనుగోలు చేసి, వాటినే బహుమతులుగా ఇస్తే ఆ డబ్బు తిరిగి మన ఆర్థిక వ్యవస్థకే చేరుతుంది. తద్వారా వృద్ధి, ఉపాధి పెరుగుతాయి



## ఢిల్లీ-కోల్‌కతా హైవేపై భారీ
# ట్రాఫిక్ జామ్

- బిహార్‌లో ఢిల్లీ-కోల్‌కతా జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్
- నాలుగు రోజులుగా కిలోమీటర్ల కొద్దీ నిలిచిపోయిన వాహనాలు

**న్యూఢిల్లీ,అక్టోబర్08,(నిజం చెపుతాం)**
దేశంలోని అత్యంత రద్దీ జాతీయ రహదారుల్లో ఒకటైన ఢిల్లీ-కోల్‌కతా హైవే (ఎన్‌హెచ్-19)పై ప్రయాణం నరకంగా మారింది. బిహార్‌లో గత నాలుగు రోజులుగా ఏకంగా 65 కిలోమీటర్ల పొడవునా భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వందలాది వాహనాలు రోడ్లపైనే నిలిచిపోవడంతో డ్రైవర్లు, ప్రయాణికులు తిండి, నీళ్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

చౌటుప్పల్,అక్టోబర్08(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మనవరాలు పుట్టిన సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో,శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ గౌడ్ కొనుగోలు చేసిన నూతన ఫార్చునర్ వాహనాన్ని ఎమ్మెల్యే తన డ్రైవ్ తో ప్రారంభించి,బత్తుల విప్లవ్ కుమార్ గౌడు కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు,చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,నాయకులు కొండూరు వెంకటయ్య,కొయ్యడ సైదులు గౌడ్,కామిశెట్టి భాస్కర్ గుప్తా,అంతటి బాలరాజు గౌడ్, పాక చిరంజీవి,రావుల స్వామి, కొరగోని లింగస్వామి,ఎండి కరీం,తొర్పునూరి రవి గౌడ్,బొంగు శ్రీనివాస్ గౌడ్,కేతరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.



# శివారెడ్డి గూడెం బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలి



భూదాన్ పోచంపల్లి,అక్టోబర్08:నిజం చెపుతాం (మహేష్):- యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామం మీదుగా ప్రవహించే మూసి వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనుల జాప్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొంతకాలంగా నత్తనడకన సాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను తక్షణమే వేగవంతం చేసి, పూర్తి చేయాలని గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల రైతులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.వర్షాకాలంలో వాగు పొంగినప్పుడు, గ్రామానికి ఇతర ప్రాంతాలకు మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. దీంతో అత్యవసర పనుల నిమిత్తం వెళ్లాలన్నా, అనారోగ్యంతో బాధపడేవారిని ఆసుపత్రికి తరలించాలన్నా తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ముఖ్యంగా వ్యవసాయ పనులు చేసుకునే రైతులు పొలాలకు వెళ్లడానికి, పండిన పంటను మార్కెట్‌కు తరలించడానికి అనేక కష్టాలు పడుతున్నారు. బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా ఉండటం వలన, ప్రజలు పాత కాలిబాట లేదా తాత్కాలిక మార్గాల ద్వారా ప్రమాదకరంగా ప్రయాణం చేయాల్సి వస్తోంది.బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం కాకపోవడానికి గల కారణాలను అధికారులు గుర్తించి, నిధుల కేటాయింపు లేదా ఇతర సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే వాటిని పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని, శివారెడ్డి గూడెం ప్రజల కష్టాలను తీర్చేందుకు బ్రిడ్జి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ బ్రిడ్జి పూర్తి అయితే శివారెడ్డి గూడెం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడి, దైనందిన జీవితం సులభతరం అవుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..

# ఈదమ్మ తల్లి మాంధాత దేవాలయ పునర్నిర్మాణ భూమి పూజ

డిండిఅక్టోబర్ 08 నిజంచెపుతాం: డిండి మండల పరిధిలోని వావిల్ కోల్ గ్రామపంచాయతీ వడ్డెర గూడెంలో , వడ్డెరుల ఆరాధ్య దైవం ఈదమ్మ తల్లి ఆలయ పున : ప్రతిష్ట దేవాలయ పునర్నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. నూతన ఆలయ నిర్మాణం చేసేందుకు గ్రామ ప్రజలందరూ ఐక్యంగా పనులు చేస్తున్నారు. గ్రామ పెద్దలు, ప్రజలు భక్తులు మహిళలు సహా కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు. అందరూ అధికసంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు , మాజీ ఎంపీటీసీ ఓర్సు అంజయ్య. బత్తుల శీను. వెంకటయ్య. వెంకటేష్. లక్ష్మీనారాయణ. సత్తయ్య. ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.





# కేంద్రంలో,శ్రీశ్రీ అరుంధతి మద్దెలమ్మ దేవత దేవాలయం శంకుస్థాపన

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్08,(నిజం చెపుతాం): శ్రీ శ్రీ మార్కండేయ మహర్షి,మాతృమూర్తి అయిన శ్రీ శ్రీ మరుందతి మద్దెలమ్మ,మాత దేవాలయం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోదేవాలయం నిర్మాణం పద్మశాలి కుల సంఘం,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైతులు,ప్రజలు,తీవ్ర వర్షా బావ పరిస్థితిలో వర్షాలు కురవడానికి,పద్మశాలి కులం మద్దెలమ్మ దేవత ను ఆరాధించినట్లయితే,వర్షాలు సమృద్ధిగా పడి,కరువు కాటకాలు తొలగి,వర్షాలు సమృద్ధిగా పడతాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలోపద్మశాలి సంఘం,సూరపల్లి జనార్ధన్(అధ్యక్షులు),వంగరి రఘు(కార్యదర్శి),సూరెపెల్లి వెంకటేశం,(వాటర్)దోర్నాల బిక్షపతి(కోశాధికారి),సింగం కృష్ణ(ప్రచార కార్యదర్శి),సూరపెల్లి వెంకటేశం(లవ్ లీ),గంజి వేణు,విడం జనార్ధన్,పగిడిమర్రి విష్ణు,పద్మశాలి కుల సంఘం కమిటీ వారు,శ్రీ మార్కండేశ్వర దేవస్థానం అధ్యక్షులు సూరెపెల్లి కుచేలు,చెరుపెల్లి లక్ష్మయ్య,మిర్యాల రాజరత్నం,గర్దాస్ రాఘవేంద్ర,సంగిశెట్టి నరేష్,గంజి రాములు,గోశిక విష్ణు,మేకని రామకృష్ణ,బాకారం శ్రీనివాసులు,రావిరాల నరసింహ,గ్రామస్తులు,తదితరులు,పాల్గొన్నారు.





# ఘనంగా ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య జన్మదిన వేడుకలు

చౌటుప్పల్,అక్టోబర్08 నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,షాది ఖానా చైర్మన్ కరీం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సంజయ్ బాబు,మోగుదాల రమేష్ గౌడ్,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,మాజీ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మాజీ కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, కామిశెట్టి భాస్కర్ గుప్తా,వీరమల్ల సత్తయ్య గౌడ్,తోర్పునూరి రవి గౌడ్ తదితరులు,చైర్మన్ ఉబ్బు వెంకటయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.




# ఉద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన రెవెన్యూ అధికారులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:అక్టోబర్ 08(నిజం చెపుతాం(టిజిటిఏ)తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ మరియు(టీజీఆర్ఎస్ ఏ) తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సంఘ నాయకులు,రాష్ట్ర అధ్యక్షులు బాణాల రామిరెడ్డి నాయకత్వంలో టిజిటిఏ జిల్లా అధ్యక్షులు పి.రవికుమార్ ఆధ్వర్యంలో టిజిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కే వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు మరియు జాయింట్ కలెక్టర్ వీరారెడ్డికి డిఆర్ఓ జయమ్మకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపి మర్యాదపూర్వకముగా కలిసి ఉద్యోగుల సమస్యల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని తెలియజేశారు. రెవిన్యూ అధ్యక్షులు,ఉద్యోగస్తులు అందరూ ఇట్టి విషయంలో సంతోషం వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు శ్రీరాధా రాష్ట్ర టీజీఆర్ఎస్ అధ్యక్షులు బాణాల రామిరెడ్డి,తెలంగాణ తహసిల్దార్ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు పి.రవికుమార్,కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ట్రెజరర్ హరికృష్ణ,జిల్లా టీఆర్ఎస్ ఏ అధ్యక్షులు కె.వెంకటరెడ్డి,సెక్రటరీ పల్లవి,ఆర్ డి ఓలు కృష్ణారెడ్డి,శేఖర్ రెడ్డి,ఎస్డిసి జగన్నాధ రావు,తహసిల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి,లాల్ బహుదూర్ శాస్త్రి,హరికృష్ణ,వీరబాబు,జ్యోతి,నాగ దివ్య,అనిత,గణేష్,ఆంజనేయులు,దశరథ,బ్రహ్మయ్య,జల కుమారి,రాష్ట్ర సంఘ నాయకులు సుధాకర్ రావు మల్లికార్జున రావు,హరికృష్ణ,లోకేందర్ రెడ్డి రామారావు,పూర్ణచందర్ ,ఎస్పి రమేష్,నరసింహ, డిప్యూటీ తహదారులు కళ్యాణ్,సురేష్,విజయలక్ష్మి,సిరాజ్,ప్రణయ్,జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది జాఫర్,ప్రణయ్,సురేష్,పరశురాం,సాయి కృష్ణారెడ్డి,అనుష,హారిక,కృష్ణవంశీ తదితరులు పాల్గొన్నారు.



# వడ్డీ వ్యాపారుల దోపిడీ.. రుణం పేరుతో విలువైన భూములు స్వాహా తనఖా కింద భూమి నమోదు

జడ్చర్ల అక్టోబర్ 8 (నిజం చెపుతాం) వ్యవసాయం చేద్దామంటే పెట్టుబడి అందక... బ్యాంకుల్లో అప్పులు పుట్టక.. రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న వడ్డీ వ్యాపారులు... వారంతపు ఫైనాన్స్ అని గ్రామాలలో మరియు, పట్టణ ప్రాంతంలో బడ అధిక వడ్డీ వ్యాపారులు తాకట్టు కింద భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. బాకీ చెల్లించినా... తిరిగి ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు.అప్పులు పుట్టక ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్న పేద రైతులు ఆస్తులను కోల్పోతున్న దృష్టాంతాలు వెలుగుచూస్తున్నాయి. తాకట్టు కింద ఏకంగా రైతుల భూముల్ని రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న కొందరు వడ్డీ వ్యాపారులు అప్పు తిరిగి కడితే వెనక్కి రిజిస్టర్ చేస్తామని ఒప్పంద పత్రాలు రాసిస్తున్నారు. తీరా డబ్బులు తిరిగి చెల్లిస్తున్నా.. ఆ సమయానికి భూముల విలువలు పెరుగుతున్నందున ఒప్పందాన్ని అమలు చేయడం లేదు. గట్టిగా నిలదీసి అడిగితే గ్రామ పెద్దల సమక్షంలో రాజీ ఒప్పందాలు చేసుకుని భూములను వ్యాపారులే సొంతం చేసుకుంటున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. భూములు ఎలాగూ తమ పేరిట రిజిస్టర్ అయినందున స్వాధీనానికి తొందరేంలేదన్న ధోరణిలో వ్యాపారులు ఉంటున్నారు. ఇలా భూముల్ని కోల్పోతున్న ఎందరో బాధితులు రాష్ట్ర రుణ విమోచన కమిషన్కు ఆధారాలతో ఫిర్యాదు చేసి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# శతాబ్ద ఉత్సవాలకు పూర్వ విద్యార్థి అయిన మాజీ ఎమ్మెల్యేకి ఆహ్వానం

జడ్చర్ల అక్టోబర్ 8 (నిజం చెపుతాం) బాదేపల్లి హై స్కూల్ పూర్వ విద్యార్థి మాజీ ఎమ్మెల్యే మల్లి జనార్దన్ రెడ్డిని బుధవారం హైదరాబాద్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్నాహక సమావేశానికి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మంజుల పూర్వ విద్యార్థులు కృష్ణ రామకృష్ణ సునీత జయప్రకాష్ కౌన్సిలర్ ఉమా శంకర్ గౌడ్ శ్యామ్ గోపాల్ శ్రీశైలం యాదవ్ సంతోష్ చారి మక్బూల్ తదితరులు పాల్గొన్నారు



# ట్రైన్ నుండి దూకుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు

రామగుండం అక్టోబర్ 8,(నిజం న్యూస్)రామగుండం రైల్వే స్టేషన్ లో..ట్రైన్ నుండి దూకి,ఒక వ్యక్తికి తలకు తీవ్ర గాయం జరిగింది.పేరు సుమిత్ గుప్తా,కరీంనగర్ నివాసి. కరీంనగర్ నుండి, రామగుండం వరకు పయ నిస్తుండగా.. రామగుండంలో ట్రైన్ ఆగిన సమయంలో నిద్రపోయి ఉన్నాడు.ట్రైన్ గదిలో ఉన్న అతను,ట్రైన్ స్టేషన్ దాటిపోతుంది కనుక దిగాలని ఉద్దేశంతో..ట్రైన్ లో నుండి దూకాడు.ఆ సమయంలో..తలకు తీవ్ర



గాయాలయ్యాయి.వెంటనే స్పందించిన ఆర్పిఎఫ్ పోలీస్ వారు,108 సిబ్బందికి సమాచారం ఇవ్వగా..తక్షణమే చేరుకొని చికిత్స చేసుకుంటూ..హాస్పటల్ కి తీసుకువెళ్లారు.ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పడాల అభిరామ్, పైలెట్ పానుగంటి శ్రీనివాస్, హాస్పిటల్ తరలించారు.తన వద్ద పర్స్ ఉండడం,అందులో 2700 రూ.ఉన్నాయి.ఆధార్ కార్డులు,లైసెన్స్,రైల్వే టికెట్ ఉన్నాయి.తన వద్ద ఉన్న డబ్బులు పర్సు,108 సిబ్బంది వారు ఆస్పటల్ సిబ్బందికి అంద చేశారు.

# ఆర్ఎస్ఎస్. బిజెపి ప్రోద్బలంతోనే సిజేఐ పై దాడి కెవిపిఎస్

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,అక్టోబర్, 08 (నిజం న్యూస్) బుధవారం కొరవి మండలం రాజోలు గ్రామంలో కెవిపిఎస్ 28వ ఆవిర్భావాల వారోత్సవాల ముగింపు సందర్భంగా జెండా ఎగరేసిన గోపి రాఘవులు నల్ల వెంకటయ్యలు అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు ఆర్ఎస్ఎస్ బిజెపి ఇటీవల కాలంలో దేశ యువతలో నింపుతున్న విద్వేషాల ఫలితంగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడికి ప్రయత్నించారని ఈ దాడికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రధాని మోడీ పూర్తి బాధ్యత వహించాలని కెవిపిఎస్ మహబూబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది ఆర్ఎస్ఎస్ ముసుగులో న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడ్డాడని ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని అన్నారు దళితుడు ఉండడాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపి జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు ఆర్ఎస్ఎస్ 100 ఏండ్ల వేడుకలు జస్టిస్ గవాయి తల్లిని ఆహ్వానించగా ఆమె తిరస్కరించినందుకు అలాగే యూపీలో బిజెపి సర్కార్ బుల్డోజర్లతో కూల్చివేస్తుంటే జస్టిస్ గవాయి బుల్డోజర్ న్యాయం చెల్లదని రాజ్యాంగ న్యాయం చెల్లుతుందని తీర్పు నివ్వడం మరికొన్ని తీర్పుల కారణంగా ఆర్ఎస్ఎస్ బిజెపి కక్షపెంచుకొని దాడి చేశాయని అన్నారు సనాతన ధర్మాన్ని అడ్డుకునే అందరినీ ప్రతిఘటిస్తామని



న్యాయవాది రాకేష్ కిషోర్ అంటున్నాడు అంటే దాని వెనకాల ఆర్ఎస్ఎస్ కుట్ర దాగి ఉందని తెలిపారు ఈ దాడిని ప్రధాని ఖండించడమే కాదు పూర్తి బాధ్యత వహించి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు తక్షణమే న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు తొ పాటు బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దుచేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ ఘటనలు దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని రామ్మూర్తి ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాయల మనోహర్ గోపి రామ్మూర్తి గొల్లపల్లి బిక్షపతి గొల్లపల్లి కృష్ణ నల్ల శంకర్ బూర్గుల శ్రీను బూర్గుల నాగరాజు నల్లబిక్షం కొమ్ము మంజుల యాదమ్మ గోపి సృజన పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ (ఇంచార్జ్)గా ఏ.సరిత బాధ్యతల స్వీకరణ...

రామగుండం అక్టోబర్ 8, (నిజం న్యూస్) కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థలో (సెక్రెటరీ)గా.. పనిచేస్తున్న శ్రీమతి సరితకు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ హైదరాబాద్ వారిచే జారీ చేయబడిన ఉత్తర్వులు మేరకు పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ (ఇంచార్జ్) సెక్రటరీ గా ఈరోజు ఉదయం బాధ్యతలు చేపట్టారు.

# ట్రైన్ నుండి దూకుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు

రామగుండం అక్టోబర్ 8,(నిజం న్యూస్) రామగుండం రైల్వే స్టేషన్ లో..ట్రైన్ నుండి దూకి,ఒక వ్యక్తికి తలకు తీవ్ర గాయం జరిగింది.పేరు సుమిత్ గుప్తా,కరీంనగర్ నివాసి. కరీంనగర్ నుండి, రామగుండం వరకు పయ నిస్తుండగా.. రామగుండంలో ట్రైన్ ఆగిన సమయంలో నిద్రపోయి ఉన్నాడు.ట్రైన్ గదిలో ఉన్న అతను,ట్రైన్ స్టేషన్ దాటిపోతుంది కనుక దిగాలని ఉద్దేశంతో..ట్రైన్ లో నుండి దూకాడు.ఆ సమయంలో..తలకు తీవ్ర



గాయాలయ్యాయి.వెంటనే స్పందించిన ఆర్పిఎఫ్ పోలీస్ వారు,108 సిబ్బందికి సమాచారం ఇవ్వగా..తక్షణమే చేరుకొని చికిత్స చేసుకుంటూ..హాస్పటల్ కి తీసుకువెళ్లారు.ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పడాల అభిరామ్, పైలెట్ పానుగంటి శ్రీనివాస్, హాస్పిటల్ తరలించారు.తన వద్ద పర్స్ ఉండడం,అందులో 2700 రూ.ఉన్నాయి.ఆధార్ కార్డులు,లైసెన్స్,రైల్వే టికెట్ ఉన్నాయి.తన వద్ద ఉన్న డబ్బులు పర్సు,108 సిబ్బంది వారు ఆస్పటల్ సిబ్బందికి అంద చేశారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన

జడ్చర్ల అక్టోబర్ 8 (నిజం చెపుతాం) భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై దాడికి ప్రయత్నించిన లాయర్ రాకేష్ కిషోర్ ని వెంటనే అరెస్టు చేయాలని కఠినంగా శిక్షించాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ లోని ఎస్సీ సామాజిక మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై పరుషప్రదాజలాలు వినియోగించిన సహచార మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని వెంటనే క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గం మండల కేంద్రంలోనిస్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ కోర్టు విధుల్లో ఉండగానే అతను పై లాయరు రాకేష్ కిషోర్ గారు భారత ప్రధాన న్యాయమూర్తి పై బూటు విస్తరణ సరికాదని దళిత సామాజిక వర్గానికి చిన్న వ్యక్తి అని అహంకారంతో కండకవరంతో కళ్ళు నెత్తికెక్కి ఒక్క భారత ప్రధాన న్యాయమూర్తి పై బూటు విస్తరణ సరికాదని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోని బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని అతని లైసెన్స్ రద్దు చేయాలని అతనికి శిక్ష పడేంత వరకు కఠినంగా శిక్షించాలని వ్యవస్థను కాపాడని నినాదాలు చేశారు అలాగే తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై సంబంధించిన శాఖ వేరే శాఖ మంత్రులు దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రిగా ఉన్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన సముచిత వాక్యాలు చేసిన పొన్నం ప్రభాకర్ గారు దున్నపోతు




అనడం ఇంతవరకు సమంజసం అంటూ పొన్నం ప్రభాకర్ గారు వెంటనే క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది క్షమాపణ చెప్పని వేళలో దళిత సమాజం సంఘటితమై తెలంగాణ రాష్ట్రంలోని ఎక్కడ తీర్గనీయమని హెచ్చరించారు క్షమాపణ చెప్తే ఓకే లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ టైగర్ జంగయ్య మాదిగ జేఏసీ ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు దానం హరిబాబు ఎంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చాల వినోద్ కుమార్ మాదిగ జిల్లా నాయకులు కరాట శీను మాదిగ భీమ్ రాజ్ మాదిగ మధు మహేష్ అమ్మ రాజు శ్రీనివాసులు లక్ష్మణ్ శివ భీమయ్య కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ప్రచార ఖర్చుల వివరాలు పక్కాగా నమోదు చేయాలి

**- అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం)అక్టోబర్ 08:భూపాలపల్లి జిల్లాలోని ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు చేయు ప్రచార ఖర్చులను పక్కాగా నమోదు చేయడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ మిని సమావేశపు హాలులో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రచార ఖర్చులకు సంబంధించి రేట్ చార్ట్ నిర్దేశించు అంశంపై డిపిఓ, ఆడిట్ అధికారులు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఎంపిటిసి జడ్పిటిసి మరియు గ్రామ పంచాయతీలు, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఖర్చులను పర్యవేక్షించడానికి రేట్ చార్ట్ రూపొందించినట్లు తెలిపారు. ఈ రేట్ చార్ట్ ప్రకారం, ప్రతీ ప్రచార సామాగ్రి, ఫ్లెక్సీ, పోస్టర్, ప్రచార వాహనాల అద్దె, ప్రకటనలు మరియు ఇతర ప్రచార ఖర్చులు స్థానిక రేట్ల ఆధారంగా అభ్యర్థులు ఖర్చులో



జమచేయబడతాయని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు మరియు పార్టీలు ఎన్నికల ప్రక్రియకు సహకరించి, సమయానికి అనుమతుల తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఆడిట్ అధికారి మానస, డిపిఓ శ్రీలత, డిపిఆర్ఓ శ్రీనివాస్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అంతం చేయడమే మన పంతం

**- క్షయ వ్యాధిపై నెలవారి సమీక్ష సమావేశం**
**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్.**

మహబూబాబాద్.అక్టోబర్, 08,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్) బుధవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సంబంధిత అధికారులతో క్షయ వ్యాధి నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, రెండు వారాల మించి దగ్గు ఉన్న వారందరినీ, గుర్తించి తెమడ పరీక్ష చేయించాలని, అవసరమైతే ఎక్స్రే కూడా తీయించడానికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి పంపించాలని, టీబీ వ్యాధి ఆరు నెలలు మందులు వాడినచో నయం చేయబడుతుందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో



స్ఫుటం క్యాంప్స్ పెట్టాలని, జిల్లాలో క్షయ వ్యాధి అంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్,టీబీ కోఆర్డినేటర్ నీలిమా శ్వేత, అశోక్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్, ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

# కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూర్ (ఎం) అక్టోబర్ 8(నిజం చెప్పుతాం) కొరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త పల్లపు హరీష్ అనారోగ్య కారణంగా మరణించాడు వారి కుటుంబాన్ని కోరటికల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం,మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, తాజా మాజీ వార్డు సభ్యులు శివరాత్రి అశోక్,సీనియర్ నాయకులు బెజ్జరబోయిన లక్ష్మణ్,పల్లపు,సిద్దయ్య,పల్లపు శ్రీనివాస్ ,శివరాత్రి ఎల్లయ్య, శివరాత్రి మహేష్,శివరాత్రి మహేష్,పల్లపు స్వామి,పల్లపు విజయ్, బొంత విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అసోసియేషన్ సభ్యులని సన్మానించిన జడ్చర్ల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు

జడ్చర్ల అక్టోబర్ 8 (నిజం చెపుతాం) నిన్న జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులుఆర్.శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ రాష్ట్ర కోశాధికారి రాజు మహబూబ్నగర్ జిల్లా కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంలో వారిని ది జడ్చర్ల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల శ్రీకాంత్ ఆహ్వానం మేరకు జడ్చర్లకు రావడం జరిగింది ఈ సందర్భంలో రాష్ట్ర నాయకులు తో పాటు జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ పాల్గొన్నారు వీరందరికీ జిల్లా నూతన కార్యనిర్వాహక అధ్యక్షులు ముచ్చర్ల శ్రీకాంత్ సన్మానం చేశారు ఇందులో సభ్యులు కిరణ్, రాము, శివకుమార్, కృష్ణమోహన్ పాల్గొన్నారు



# బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

జడ్చర్ల అక్టోబర్ 8 (నిజం చెపుతాం) జడ్చర్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయపడ్డాడు. ఆర్సీ తాండాకు చెందిన శంకర్ బైక్పై జడ్చర్ల నుంచి ఆవంచ వైపు వెళ్తున్నాడు. ఒక్కసారిగా కుక్క అడ్డురావడంతో వాహనం అదుపుతప్పి కింద పడటంతో శంకరు తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రాంతంలో చికెన్ సెంటర్ల వ్యర్థాలు రోడ్డు పక్కన వేయడంతో కుక్కలు, పందుల సంచారం పెరగడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.



# నగరంలో..రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం..





**- రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో..**

రామగుండం అక్టోబర్ 8, (నిజం న్యూస్)రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా..రామగుండం కమిషనరేట్ లోని,స్థానిక రామగుండం మున్సిపల్ ఆఫీస్ చౌరస్తా వద్ద సీఐ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో..ఎస్సై జి. హరి శేఖర్,మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది,హెల్మెట్ లేని వాహనాలను ఆపి, వాహనదారులను కు ట్రాఫిక్ పై అవగాహన కల్పించడంలో..మరియు వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.టూ వీలర్ ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడే,హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకుంటానని వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.హెల్మెట్ లేకపోవడం వలన ఆక్సిడెంట్లు జరిగి ప్రాణాపాయం జరుగుతుందని,వారికి సీఐ.బి.రాజేశ్వరరావు తెలియజేయడం జరిగింది.

# అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

**- ఎఫ్ హెచ్ ఓ శివాజీ**

చౌటుప్పల్,అక్టోబర్08(నిజం చెపుతాం): ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటే అగ్నిప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చునని అగ్నిమాపక స్టేషన్ ఆఫీసర్ శివాజీ అన్నారు.బుధవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ప్రతిభ ఒకేషనల్,శ్రీ మేధా జూనియర్ కళాశాలలో అగ్నిమాపక అధికారులు అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వాటి నివారణ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అగ్ని మాపక నివారణ చర్యలు, అనుసరించవలసిన చర్యలు,ఫైర్ సర్వీస్ సిబ్బంది విద్యార్థులకు డెమో ద్వారా అవగాహన కల్పించారు.ప్రజలు ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల




కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి,ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్,స్టేషన్ హౌస్ ఆఫీసర్ శివాజీ,పాండు జమిందార్,భాగ్య నాయక్,నరేష్,నరసింహ, కళాశాల అధ్యాపక బృందం,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ పోటీలలో రాష్ట్రస్థాయి రికార్డు సృష్టించిన మోడరన్ విద్యార్థి అభిషేక్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... అక్టోబర్ 8..,నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మోడరన్ జి.ఆర్.సి. జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బోను అభిషేక్ బ్యాడ్మింటన్ పోటీలలో ఒకేసారి మూడు విభాగాల్లో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయిలో రికార్డు సృష్టించాడు.అనంతపురంలో ఈనెల 4 నుండి 7 వరకు జరిగిన ది యోనెక్స్ సన్ రైజ్ ఏపీ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ అండర్ -17 పోటీలలో అభిషేక్,మ్యాన్ సింగిల్ విభాగంలో, బాయ్స్ డబుల్స్ విభాగంలో, అలాగే మిక్స్ డబుల్స్ విభాగంలో కలిసి మూడు క్యాటగిరీలలో విజేతగా నిలిచి ఈ ఘనత సాధించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు బుధవారం విలేకరులకు తెలిపారు. అదేవిధంగా బాయ్స్ సింగిల్స్ విభాగంలో కూడా అభిషేక్,రన్నర్



గా నిలిచి సత్తా చాటినట్లు రావు పేర్కొన్నారు. పాల్గొంటున్న ప్రతి పోటీలో వరుసగా విజేతగా నిలుస్తున్న అభిషేక్ భవిష్యత్తులో భారతదేశం గర్వించే క్రీడాకారుడు కావాలని జి. వి.రావు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అభిషేక్ టెలిఫోన్ ద్వారా మాట్లాడుతూ.... మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు తనను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీలలో పాల్గొని విజేతగా నిలవడమే తన లక్ష్యమన్నారు. అనంతరం అభిషేక్ తండ్రి శేఖర్ మాట్లాడుతూ... అభిషేక్ ప్రతిభను బాల్యం నుండే గమనించి తనను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అభిషేక్ ను ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ సిబ్బంది, సహచర విద్యార్థులు అభినందించారు.

# గత 20 సంవత్సరాలుగా మౌలిక సదుపాయాల అభివృద్ధి కి నోచుకోని పర్లవపేట చేపల మార్కెట్

**- కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ తక్షణమే అభివృద్ధి పనులు చేపట్టాలి.**

కాకినాడ, అక్టోబర్ 8 (నిజం ప్రతినిధి):కాకినాడ స్మార్ట్ సిటీ పరల్లోపేటలో స్థానిక చేపల మార్కెట్ గత 20 సంవత్సరాలుగా మౌలిక సదుపాయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని పరలోపేట ప్రజలు, మార్కెట్ పై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్ సి పి ఐ) రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా స్మార్ట్ సిటీ నినాదంతో ఎనలేని అభివృద్ధి చేశామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎక్కడ నగర అభివృద్ధి కనబడడం లేదని తెలిపారు, పరలోపేట చేపలు మార్కెట్లో తక్షణమే స్లాబ్ నిర్మించి మార్కెట్ ని అభివృద్ధి చేయాలని, మరియు విశ్రాంతి గదులు నిర్మించాలని, పారిశుద్ధ్య పనులు చూడాలని కోరారు. మార్కెట్ నిర్మాణం చేసేవరకు మత్స్యకారులకు అండగా నిలుస్తామని, పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# తపాలా బిళ్ళల సేకరణ మంచి అలవాటుగా మార్చుకోవాలి- డిఎఫ్ఓ





కాకినాడ, అక్టోబర్ 8 (నిజం ప్రతినిధి): సాంకేతికత పెరుగుతున్న క్రమంలో ప్రతిఒక్కరూ తపాలా బిళ్ళల సేకరణ మంచి అలవాటుగా మార్చుకోవాలని జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్. రామచంద్రరావు సూచించారు.స్థానిక సినిమా రోడ్డులోని సూర్య కళా మందిరంలో బుధవారం జిల్లా అటవీ శాఖాధికారి ఎస్. రామచంద్రరావు పిలోత్సవం-2025 "జిల్లా స్థాయి పిలాటలిక్ ఎగ్జిబిషన్ (తపాలా బిళ్ళల ప్రదర్శన)" కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమమునకు అసిస్టెంట్ డైరెక్టర్ (ఫిలటలీ), ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్, విజయవాడ జీ. శివ నాగరాజు నాగరాజు మాట్లాడుతూ మొబైల్ ఫోనులు, అంతర్జాలం వేగముగా విస్తరించి, వ్యక్తిగత ఉత్తరాలు పూర్తిగా అంతరించిపోయే ఈ దశలో కూడా పిలాటలీ అభిరుచి గల అభిమానులు, ఔత్సాహికులు ఒకే వేదికపై తరచూ ఇలా ప్రదర్శనల ద్వారా ఈ కళకు జీవం పోస్తున్నారని కొనియాడారు. అలాగే పోస్టల్ స్టాంపులు విద్యార్థులలో ఎంతో విజ్ఞానాన్ని పెంపొందిస్తాయన్నారు. గౌరవ ముఖ్య అతిథి జిల్లా అటవీ శాఖాధికారి రామచంద్రరావు మాట్లాడుతూ ఈ ఫిలాటలీ అభిరుచి అతి ప్రాచీనమైనదని, తపాలా శాఖ తరచుగా విడుదల చేసే స్టాంపుల వలన ఈ కళ అజరామరంగా భావితరాలకు అందాలని ఆకాంక్షించారు. కాకినాడ డివిజనల్ సూపరింటెండెంట్ కె. కృష్ణ శాఖచే స్వయంగా నిర్వహింపబడుతున్న ఫిలాటలిక్ ఎగ్జిబిషన్ అని, కాకినాడలో గల అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ అరుదైన తపాలా బిళ్ళల ప్రదర్శనను తిలకించి ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ఫిలాటలిక్ ఎగ్జిబిషన్ గురువారం నాడు కూడా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో కాకినాడ పోస్టల్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ (హెడ్ క్వార్టర్స్) గంటి రామకృష్ణ, పి.వి.రమణ మూర్తి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ (రెగ్యులర్), సామర్లకోట అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ డి.అనిల్ అంబేద్కర్ కుమార్, ముడుగు లక్ష్మణ్ కుమార్, ఇన్స్పెక్టర్ పోస్ట్స్, సౌత్ సబ్ డివిజన్, పెద్దాపురం పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.బ్రహ్మం నాయక్, పబ్లిక్ గ్రీవెన్సెస్ ఇన్స్పెక్టర్ బి.జగదీశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ పోస్టల్ స్టాంపుల ప్రదర్శనకు వివిధ పాఠశాలల విద్యార్థులు, ఔత్సాహికులు, పిలాటలిస్ట్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి







**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.**
**- విద్యార్థినీలకు పోక్సో చట్టం, గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి అవగాహన**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 08 (నిజం చెపుతాం)బుధవారం రోజు వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పామాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు,బాల్యవివాహలు పోక్సో నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సమాజంలో చిన్నారులపై నేరాలను అరికట్టడంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పిల్లలకి థర్డ్ పేరెంట్ గా వ్యవహారించాలని, వారిపై ఎల్లప్పుడూ ఒక దృష్టి పెట్టి తప్పుడు మార్గంలో వెళ్లకుండా చర్య తీసుకోవాలన్నారు.జిల్లాలోని అన్ని కళాశాల, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫోక్సు చట్టాల గురించి గుడ్ టచ్ బాడ్ టచ్ మీద అవగాహన కల్పిస్తున్నామని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు, ఇంటిదగ్గర తల్లిదండ్రులు కూడా పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని తెలియజేశారు. సమాజంలో అందరూ కలిసికట్టుగా ఒక అంశాన్ని లేవనెత్తినప్పుడే నేరాలు జరగకుండా నివారించవచ్చని చెప్పారు. ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించి పోక్సో చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలని, చక్కటి వనపర్తి నిర్మాణానికి కృషి చేయాలని తెలియజేశారు. చిన్నారులపై జరిగే అఘాయిత్యాలపై ప్రతి ఒక్కరూ గలం విప్పాలని ఎస్పీ చెప్పారు.అదేవిధంగా సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ.. ఆన్లైన్ మోసాలు,సైబర్ మోసాలు ఉపాధ్యాయులు విద్యాసంస్థలలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులను , వారి కుటుంబ సభ్యులకు అప్రమత్తం చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆన్లైన్ లో వీడియో కాల్స్ చేసి, పోలీసు అధికారులం అంటే నమ్మరాదని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, రాంబాబు, కొత్తకోట ఎస్సై,ఆనంద్, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై, హిమబిందు,కొత్తకోట వైద్యాధికారి, ఆసియాబేగం అప్పరాల వైద్యాధికారి, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,రవి పాఠశాలఉపాధ్యాయులువిద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘీక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- చౌటుప్పల్ పట్టణంలో ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం**
**- అడ్లూరి పై ఈగ వాలిన మాదిగలు సహించరు**
**- బోయ లింగస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి**





చౌటుప్పల్,అక్టోబర్08(నిజం చెపుతాం):చౌటుప్పల్ పట్టణం లో ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక మీడియా సమావేశ కార్యక్రమంలో కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపి,దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ..మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ ను అవమానించిన పొన్నం ప్రభాకర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మాదిగలు అందరు ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఉద్యమాన్ని తీవ్రంగా మలచి,ఆందోళనలు చెపట్టి పొన్నం ప్రభాకర్ కు మాదిగల ఉద్యమ రుచి చూపిస్తామన్నారు.అతనిని మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేసేదాకా పోరాటం చేస్తామని తెలిపారు.సాటి దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి పై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేస్తే పొన్నం ప్రభాకర్ పక్కనే కూర్చున్న దళిత వర్గానికి చెందిన మంత్రి వివేక్,పొన్నం వ్యాఖ్యలు ఖండించక పోవడం విడ్డూరమని,దళిత మంత్రిగా మిమ్మల్ని చూసి దళితులు నివ్వేర పోతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో దళిత జాతీ ఆత్మగౌరవ పథాకగా సాగుతున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై ఈగ వాలిన దళిత జాతీ మాదిగలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమం ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు,తూర్పింటి యాదయ్య,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు కొయ్యలగూడెం వెంకటేష్,మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్,మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్,ఎర్ర అర్జున్,ఎర్ర విగ్నేష్,బోయ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 08 (నిజం చెపుతాం)విద్యార్థులు ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటూ, ప్రాథమిక విధులను పాటించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. బుధవారం వనపర్తి జిల్లాలోని చిట్యాల గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సంక్షేమ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు ఆర్టికల్ (14), ఆర్టికల్ (19) మరియు ఆర్టికల్ (21) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఆర్టికల్స్ ను గోల్డెన్ ట్రయాంగిల్ ఆర్టికల్స్ అంటారు అని తెలియజేశారు. అదేవిధంగా మహిళలకు, చిన్నపిల్లలకు, షెడ్యూల్ ట్రైబ్స్, షెడ్యూల్ క్యాస్ట్, వయోవృద్ధులకు, మతి స్థిమితం లేని వారికి, సామూహిక విపత్తు మరియు మానవ అక్రమ రవాణా బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు ఎన్ ఎ ఎల్ ఎస్ ఎ 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీని వీడిన అవిరె నారాయణ.



బయ్యారం:అక్టోబర్. 08.(నిజం చెపుతాం)మండలంలోని అల్లిగూడెం గ్రామపంచాయతీకి చెందిన అవిరె నారాయణ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీని వీడుతున్నట్లు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నా 14 సంవత్సరాల వయస్సు నుండి న్యూ డెమోక్రసీ పార్టీలో నాలుగు దశాబ్దాల కాలం అనేక విభాగాలలో పనిచేసినట్లు తెలిపారు.న్యూడెమోక్రసీ పార్టీ చంద్ర పుల్లారెడ్డి,గడ్డం వెంకటరామయ్య, అశోక్ అజ్ఞాత దళం సమయంలో పార్టీ కొరియర్ పని చేసి కేసులపాలయ్యామని గుర్తు చేశారు. న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు సిద్ధాంతాలను గాలికి వదిలడం వల్ల పార్టీ ముక్క చెక్కలై ప్రజాఆధరణ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ పార్టీలో చేరకుండా, స్వచ్ఛందంగా జీవితం గడపాలని నిర్ణయం తీసుకున్నట్టు మీడియాకు తెలిపారు.

# డెంగ్యూ వ్యాధితో బాలుడు మృతి



బయ్యారం:అక్టోబర్. 08.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని జగ్గు తండా గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.గోగుల అజయ్(15) డెంగ్యూ జ్వరంతో బాధపడుతు బుధవారం మృతి చెందాడు.మృతుని తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 28వ తారీకు తీవ్ర జ్వరంతో బాధపడుతున్న కొడుకుని తీసుకొని మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకువెళ్లారు.ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించగా డెంగ్యూ ఫీవర్ గా వైద్యులు నిర్ధారించారు.ఆసుపత్రిలో డాక్టర్ ఎంజీఎం కు రిఫర్ చేశారు.అక్కడ వారం రోజులపాటు చికిత్స పొందుతున్న క్రమంలో రక్తకణాలు తగ్గడంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు.-అజయ్ మృతి చాలా బాధాకరం అని బాలుడు చదివే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవేంద్ర చారి విచారం వ్యక్తం చేశారు.పదవ తరగతి చదువుతున్న అజయ్ చదువుల్లో,ఆటల్లో చురుకుగా పాల్గొనే వాడని ఒక్కసారి విన్న పాఠాన్ని మర్చిపోయే వాడు కాదని, అతని మరణ వార్త చాలా బాధాకరంగా ఉందని అన్నారు. అజయ్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. స్కూల్లో రెండు నిమిషాల పాటు విద్యార్థులు,ఉపాధ్యాయులు మౌనం పాటించారు.

# నిరంతరం ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తున్న సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ

**- ( అశోకన్న) అభ్యర్థులను గెలిపించండి. ప్రజల హక్కుల కోసం నాలుగు దశాబ్దాలుగా నిరంతర పోరాటం చేస్తున్న న్యూడెమోక్రసీ (అశోకన్న) పార్టీ**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, అక్టోబర్, 08 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లాలో 5 జడ్పీటిసి, 15 ఎంపిటిసి స్థానాలకు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ అభ్యర్థుల పోటీ.పోడు భూముల కోసం పోరాటం చేసి 10 లక్షల ఎకరాలు ప్రజలకు పంచిన చరిత్ర న్యూ డెమోక్రసీ పార్టీదే డబ్బు, మందు ప్రలోభాలతో ఓట్లను కొనుగోలు చేసే పాలకపక్ష పార్టీలను తిరస్కరించండి.నిజాయితీ, నిస్వార్థతతో ప్రజల అభివృద్ధికి కృషి చేసే న్యూ డెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలి విప్లవాత్మక ధోరణితో గ్రామాల అభివృద్ధి పునాదిని బలపరచిన న్యూ డెమోక్రసీ పార్టీ నాయకత్వం.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలలో నిజాయితీగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలని ఈరోజు జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి, సనప పొమ్మయ్య, భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మదార్ లు పాల్గొని మాట్లాడుతూ...... రాష్ట్రంలో జరగబోతున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో మహబూబాబాద్ జిల్లా లో 5 జడ్పిటిసిలకు, 15 ఎంపీటీసీలకు పార్టీ పోటీలో నిలుస్తుంది. గత 40 సంవత్సరాలకు పైగా ప్రజా సమస్యలపై ప్రజల హక్కుల కోసం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేయడం జరిగింది. ఈ ఉద్యమాలలో అనేకమంది విప్లవకారులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాల ఫలితంగానే గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములను కొట్టించి ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర పార్టీకి ఉందని వారు అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు అనేక సమస్యలు పరిష్కరించడం జరిగింది. నేడు ఎన్నికలు అంటే డబ్బు, మందు, తదితర ప్రలోభాలతో ప్రజలను పాలకవర్గ పార్టీలు మభ్యపెడుతూ అధికారంలోకి వస్తున్నాయి. పాలకవర్గ పార్టీలు ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన తర్వాత ప్రజలను విస్మరించి వారి స్వలాభాల కోసం వెంపర్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆస్తులను కూడబెట్టుకుంటున్నారని అన్నారు

# గోదావరిఖని నుండి తిరుపతి, అరుణాచలంకి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు..

**- డిపో మేనేజర్ నాగభూషణం**

రామగుండం అక్టోబర్ 8, (నిజం న్యూస్)ప్రయాణీకులకు తెలియ జేయునది ఏమనగా..తేది: 12.10.2025 రోజున గోదావరిఖని నుండి, అరుణాచలం,తిరుపతికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయనైనది. తేది:12.10.2025 రోజు మద్యాహ్నం గం.02:00 లకు గోదావరిఖని నుండి, బయలుదేరే ఈ బస్సు13.10.2025 ఉదయం కాణిపాకం చేరుకొని,దర్శనం అనంతరం మద్యాహ్నం వరకు వెల్లూర్ గోల్డెన్ టెంపల్ చేరుకుంటుంది. తదుపరి,ఆదేరోజు సాయంత్రం వరకు అరుణాచలం చేరుకొని గిరిప్రదక్షిణ, అరుణాచలేశ్వరుడి దర్శనం అనంతరం..అక్కడ బస చేసి, మరునాడు ఉదయం అరుణాచలం నుండి బయలుదేరి (తేది:14.10.2025) మధ్యాహ్నం వరకు తిరుపతికి చేరుకుంటుంది.అక్కడ కలియుగదైవం ఐన శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం,తిరుపతి నుండి,బయలుదేరి.. తేది:16.10.2025 రాత్రి వరకు గోదావరిఖని చేరుకుంటుంది.ఈ సర్వీసుకు చార్జి పెద్దలకు,రూ.5,500 పిల్లలకు,రూ.4,200 మరిన్ని వివరాలకు సెల్. 7013504982, 7382847596 గల నంబర్లకు చేయగలరు.

# మాధవ నగర్ రైల్వే వంతెన పూర్తి చేయాలని బిజెపి ఆందోళన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (నిజం చెపుతాం):-నిజామాబాద్ జిల్లా లో నిజామాబాద్ నగర శివారులోని మాధవ నగర్ వద్ద నిర్మిస్తున్న రైల్వే వంతెన పనులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా చెల్లించాల్సిన 10 కోట్ల రూపాయల పెండింగ్ నిధులను వెంటనే మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు. కులాచారి.దినేష్ పటేల్ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం సరికాదని కులాచారి.దినేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో శ్లోక్ ధైవిక్, శర్విన్ దివిత్ కవల సోదరుల జన్మదిన వేడుకలు

### - క్వింటా బియ్యం, సహా పంక్తి భోజనాలు, పండ్లు పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు: అక్టోబర్ 8 (నిజం చెపుతాం) మణుగూరు ఏరియా సింగరేణి కార్మికుడు ఓసి- 2 ఎస్ అండ్ డి ఎలక్ట్రికల్ మెయింటినెన్స్ సెక్షన్ లో పనిచేస్తున్న నాగుల సతీష్ రజిత దంపతుల కవల సోదరులు శ్లోక్ ధైవిక్, శర్విన్ దివిత్ జన్మదిన వేడుకలు అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమానికి క్వింటా బియ్యాన్ని వితరణగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు వృద్ధులకు సహా పంక్తి భోజనాలు పండ్లు పంపిణీ చేశారు. చిన్నారులకు వృద్ధులు, బంధుమిత్రులు ఆశీస్సులు అందజేయడంతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సతీష్ రజిత దంపతుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం తమ చిన్నారుల జన్మదిన వేడుకలు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగుల సతీష్, రజిత, ఉత్తమ సామాజిక సేవా కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత నాగుల జ్యోతి, దాతల కుటుంబ సభ్యులు అశోక్ పద్మ, నాగుల సుగుణ, వెంకటి, రవికుమార్, మహేష్, గాయత్రి, వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో వెటర్నరీ క్యాంప్ విజయవంతంగా నిర్వహణ



భద్రాచలం అక్టోబర్ 8(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం, అక్టోబర్ 8:గ్రామీణ ప్రాంతాల్లో పశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచే లక్ష్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం (26439) ఆధ్వర్యంలో ప్రైమరీ వెటర్నరీ సెంటర్, రేగుబల్లి, దుమ్ముగూడెం నందు బుధవారం ఉదయం వెటర్నరీ క్యాంప్ నిర్వహించబడింది.ఈ క్యాంప్‌లో ఆవులు, బర్రెలు, గేదెల కోసం ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడి, టీకాలు మరియు అవసరమైన మందుల పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమానికి సహకారం అందించిన డా.ఎన్.లికిత, మరియు డా. కె.సుధారాణి,(చర్ల వైద్యురాలు) కు రోటరీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.కార్యక్రమానికి ప్రెసిడెంట్ శ్రీమతి వి.వరలక్ష్మి, సెక్రటరీసి.ఏ పి. బాల శ్రీ కృష్ణ మహేంద్ర, కోశాధికారి పి.హరి ప్రసన్న కుమార్,ప్రెసిడెంట్ ఎలెక్ట్ షేక్ అజీమ్,ప్రోగ్రాం చైర్మన్ మల్లికార్జున రావు,పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు.ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు యశోదా రాంబాబు,ప్రభాకర్ గుప్తా, జక్కరయ్య,మధుసూదనరావు, తదితర సభ్యులు చలపతి రావు, రాజశేఖర్, సంబశివరావు, విక్టోరియా, ఎల్.ఎన్. శేషుకుమార్ చురుకుగా పాల్గొన్నారు।రూరల్ కమ్యూనిటీలో పశువుల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం రోటరీ క్లబ్ సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది.

# భద్రాద్రి జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష



భద్రాచలం అక్టోబర్ 8(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సారపాక ఆధ్వర్యంలో 2025 26 సంవత్సరం కై జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష వ్రాయబోయే విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుటకు ఈ నవోదయ మోడల్ పరీక్షను భద్రాచలం బస్టాండ్ వెనుక సిద్దార్థ ఒకేషనల్ కాలేజ్ నందు 5/10/2025 ఈ ఆదివారం ఉదయం 9:30 నిమిషాలకు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు, మెంటల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజెస్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని నవోదయ స్కూల్ కి అప్లై చేసుకున్న తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసారు. ఈ మోడల్ పరీక్ష లో మొదటి మూడు ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు కోచింగ్ ఉచితం గా ఇవ్వబడునని డైరెక్టర్ డా. బి ఎన్ ఆర్ తెలియజేసారు. నవోదయ మోడల్ పరీక్ష రాయబోవు విద్యార్థులు ఒక్క రోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోగలరుపూర్తి వివరాలకై సంప్రదించండి.9866283566 7675040619.

# ఇక్ఫాయ్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో “ఆర్కిటెక్చర్ రంగం పై కృత్రిమ మేధ ప్రభావం” జాతీయ సదస్సు




సోమాజిగూడ, అక్టోబర్ 8 (నిజం చెప్తాం): ఇక్ఫాయ్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో మంగళ వారం రోజు ఆర్కిటెక్చర్ రంగంపై కృత్రిమ మేధ ప్రభావం అనే అంశం పై జరిగిన జాతీయ సదస్సు లక్డికాపూల్ లోని అడోబ్ హోటల్లో నిర్వహింప బడింది. ఈ సదస్సు ప్రపంచ “ఆర్కిటెక్చర్ డే” సందర్భంగా ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి దేశంలోని నిష్ణాతులైన ఎంతోమంది ప్రముఖ ఆర్కిటెక్టు పాల్గొని తమ అనుభవాలను, కృత్రిమ మేదస్సు పాత్రను ఔత్సాహిక విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ఠ అథిదిగా కొల్హాపూర్ నుండి పేరెన్నిక గన్న ఆర్కిటెక్ట్ శిరీష్ బేరి మరియు విశిష్ఠ అథిదిగా డా. మాసిమో వియోనిల్లా సలహాదారుగా వ్యవహరించి ప్రసంగించారు. వివిధ అంశాలలో ప్రసంగించిన వారిలో ప్రముఖ ఆర్కిటెక్టు దార్వాడ నుంచి సాహిల్ తన్వీర్, అహ్మదాబాద్ నుంచి సుబీన్ జమీల్, రాంఛీ నుంచి సురభీ కుమారీ, ఢిల్లీ నుంచి మానిష్ సిరిపురపు ప్రసంగించారు. అదే విదంగా ప్రముఖ అంతర్జాతీయ వాస్తు, జ్యోతిష్య శాస్త్రవేత్త రవి రావు ప్రసంగిస్తూ కృత్రిమ మేధలో మన పురాతన వేదాలు పోషించిన పాత్రపై ఆసక్తికర విషయాలను ఉదాహరణలతో పంచుకున్నారు. తోలుత ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలనగావించి ప్రారంభోత్సవ ఉపన్యాసంలో, ఇటువంటి సదస్సులు ఏర్పాచేసి తమ విద్యార్థులకు పాఠ్యాశాలతోపాటు అనుభవ పూర్వక అంశాల పట్ల అవగాహనకలిపించే చర్యగా సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇక్ఫాయ్ వ్యవస్థాపకులు ఎన్.జె. యశశ్వి జీవిత విషేశాలపై ప్రచురించిన “ఫస్ట్ ఫర్ ఎవర్” అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఇక్ఫాయ్ సొసైటీ ఛైర్ పర్సన్ శోభారాణి యశశ్వీ, ఇక్ఫాయ్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సలహాదారు వెంకట్ పీసపాటి, ప్రిన్సిపల్ డా. మహేంద్ర సోనవాని, సదస్సు కన్వీనర్ డా. అనీల్ కుమార్ నగరంలోని వివిధ ఆర్కిటెక్చర్ కాలేజిల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మనసున్న మారాజుకి మనసారా కృతజ్ఞతలు



షాద్ నగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే ఆశీస్సులతో ఎల్ వో సి పంపిణీ
కేశంపేట అక్టోబర్ 8 (నిజం చెపుతాం)
కేశంపేట మండల పరిధిలోని
భోదునంపల్లి గ్రామంలో వడ్ల లీలావతి అత్యవసర చికిత్స కోసం 250000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) తమ కుటుంబీయులకు వడ్ల గోవిందమ్మ కు ఎల్ ఓ సి అందజేయడం జరిగింది.
ప్రజల పాలన ప్రభుత్వంలో
ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా పరిపాలన కొనసాగిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్నకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న ఎల్లవేళలా నియోజకవర్గంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు అంకితమై ప్రజల సేవకుడిలా పనిచేస్తున్నందుకు బొదనం పల్లి కాంగ్రెస్ యువ నాయకులు నీలం పాండు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో
నీలం పాండు, నాయకులకు పిప్పళ్ళ శేఖర్, చాకలి మల్లేష్, శ్రీకాంత్, కుమ్మరి సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మను దర్శించుకున్న రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - రానున్న అన్నీ ఎన్నికల్లో భారాస విజయం సాధించాలని అమ్మవారికి మొక్కులు, బీసీలను వంచిస్తున్న కాంగ్రెస్ సర్కార్, కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి జరిగింది. విశ్వనగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్ దే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం ఖాయం, భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం, విజయవాడలోని ఇంద్రకీలాద్రి కనుక దుర్గమ్మ అమ్మవారిని భారాస రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి యువ నేత రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించాలని బెజవాడ కనుక దుర్గమ్మను మొక్కున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకుంటాము అని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రాన్ని దోచుకోవడంలో ఉన్న ఆసక్తి అభివృద్ధి చేయడంలో లేదన్నారు. సీఎంగా కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్నింట్లో అగ్రపథంలో నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమే కాకుండా అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. మున్సిపల్, ఐటీ శాఖల మంత్రిగా నాడు కేటీఆర్ హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరాల సరసన నిలబెట్టారన్నారు. దాన్ని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాపాడటంలో విఫలం అయ్యిందన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా రూపు రేఖలు మార్చిన కేటీఆర్ ను కుట్ర పూరితంగా ఇబ్బందులు పెట్టేలా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది సరైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను వంచించేలా కాంగ్రెస్ సర్కార్ తీరు ఉందన్నారు. బీసీలు కాంగ్రెస్ పార్టీని తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయి అని వెల్లడించారు.

# బీసీ రిజర్వేషన్ల అమలుపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హైకోర్టులో పిటిషన్



షాద్ నగర్ అక్టోబర్ 8 (నిజం చెపుతాం)బీ తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 9ను అమలు చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం హైకోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ తో కలిసి ప్రభుత్వానికి మద్దతుగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ పలువురు తో కలిసి ఆయన పిటిషన్ దాఖలు చేయడం జరిగింది. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల రాజకీయ అభ్యున్నతికి పాటుపడే విధంగా తీసుకువచ్చిన ఈ రిజర్వేషన్లు అమలు జరిగేలా చూడాలని న్యాయస్థానాన్ని ఆయన సమర్పించిన దరఖాస్తు ద్వారా కోరారు. 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియపై జరుగుతున్న వివాదం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హైకోర్టును ఆశ్రయించడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఇదిలా ఉండగా 42% రిజర్వేషన్ల ప్రక్రియ అంశాన్ని ముందుగా తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు పిటిషనర్‌కు ఇటీవలే సూచించి దరఖాస్తును తిరస్కరించిన విషయం ఈ సందర్భంగా అందరికీ తెలిసిందే. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారణ జరిపింది. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వంగా గోపాల్ రెడ్డి ఈ రిజర్వేషన్ల జీవోను సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.పిటిషనర్ తన వాదనలో కీలక అంశాలను ప్రస్తావించారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయగా.. ఇప్పటికే ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయన్నారు. ఈ మొత్తం రిజర్వేషన్లు కలిపితే 67 శాతానికి చేరుతాయని.. ఇది ముమ్మాటికీ 50 శాతం పరిమితిని మించి ఉంటుందని గోపాల్ రెడ్డి తరపు న్యాయవాది వాదించారు. అంతేకాకుండా ఈ రిజర్వేషన్లు పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285కి విరుద్ధమని, ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నాయని ఆయన వాదించారు. అయినప్పటికీ ఈ అంశాన్ని హైకోర్టులో తెలుసుకోవాలని చెప్పడంతో ఇప్పుడు 42% రిజర్వేషన్ల అమలు కోసం హైకోర్టులో కీలక దశగా చేరుకుంది. ఈ నేపథ్యంలో ఈరోజు జరిగే వాదనలకు ముందు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రిజర్వేషన్ల అమలు కోసం పిటిషన్ వేయడం ఇప్పుడు సంచలనంగా మారుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ వెంట జాజుల శ్రీనివాస్ గౌడ్, మెట్టు సాయి తదితరులు ఉన్నారు..

# నేతాజీ నగర్ కాలనీలో పలు సమస్యలపై గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి వినతి పత్రం

### -అందజేసిన నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.



శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు శానిటేషన్ సిబ్బంది కొరత వల్ల కాలనీలో పలు ప్రదేశాల్లో చెత్త చెదారం పేర్కొంది. వీధిలైట్లు డ్రైనేజీ ఔట్లెట్ లేక మురుగునీరు కాలనీలో నిలబడి దుర్వాసన వస్తుంది. దీని వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలోని సమస్యలపై గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని అన్నారు కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. కాలనీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్, సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు, జోషి రాఘవేంద్ర శర్మ, చిట్టెమ్మలాల్ రెడ్డి, జయ రెడ్డి, రాధా రాణి రెడ్డి, అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందించారు కాలనీలో ఉన్న సమస్యలు త్వరగా పరిష్కరణ పరిష్కరించాలని విన్నవించుకున్నారు. కాలనీలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని గౌరవనీయులైన కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ అసోసియేషన్ సభ్యులు.

# జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన షూ దాడి అమానుషం

### - మీసాల ఉపేందర్



పాలక వీడు అక్టోబర్ 8 నిజం చెపుతా%శీ% న్యూస్ దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్నహా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై సనాతన ధర్మం ముసుగులో అడ్వకేట్ రాకేష్ కిషోర్ తన కాలి బూట్ తో జరిపిన మనువాద దాడిని భారత దేశం పై జరిగిన దాడిగా పరిగణిస్తూ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల ఉపేందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాడిజరిగిన రోజు దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజు అని,భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత,లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే భారత జాతి భావిస్తుంది అని సుప్రీమ్ కోర్ట్ మన రాజ్యాంగానికి రక్షకుడు,మన ప్రజాస్వామ్యానికి ప్రాణం, న్యాయం కోరిన ప్రతి పౌరుడి చివరి ఆశ్రయమై,మన హక్కులు, స్వేచ్ఛలు, న్యాయమున్నాయన్న విశ్వాసం కల్పించే మహత్తరమైన సంస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై న్యాయాదేవత ముందే చేసిన దాడి కేవలం వ్యక్తిగత దాడి కాదు అని ఇది భారత రాజ్యాంగం మీద,ప్రజాస్వామ్యం మీద ,న్యాయం మీద దాడి అనిభారతదేశానికే ఘోర అవమానం అని,సీనియర్ న్యాయవాది అయిన రాకేష్ కిషోర్ ఉద్దేశ్యపూర్వకంగా దేశ అత్యున్నతన్యాయస్థానంలో కనీసవిలువలు ,నియమనిబంధనలు అతిక్రమించి ఎవరి ప్రోద్భలంతో ఈ దాడి చేశారో విచారణ జరిపి రాకేష్ ను దేశద్రోహిగాపరిగణించాలని కోరారు. న్యాయస్థానం స్వతంత్రంగా ఉంటేనే ప్రజాస్వామ్యం నిలుస్తుందని,న్యాయమూర్తి గౌరవం కూలిపోతే, దేశ ప్రతిష్ఠ కూలిపోతుందని,ఇది ప్రతి భారతీయుడికి జరిగిన అవమానం అని, దాడి తరువాత కూడా ఏమాత్రం జంకకుండా ఇలాంటి దాడులు తనను ఏమాత్రం ప్రభావితం చేయలేవని అంటూ ఎంతో హుందాగా తన విధులను నిర్వర్తించిన జస్టిస్ బి.ఆర్.గవాయికి భారత జాతి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది అని, తెలుగు నేలపై మహాత్మా పూలే, అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో పోరాడుతున్న , రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు ఎస్సీ,ఎస్టీ,బీసీ కులసంఘాల నాయకులు జస్టిస్ బి.ఆర్ గావాయి పై జరిగిన దాడిని గమనించి,సనాతన ధర్మం ముసుగులో జరుగుతున్న ఇటువంటి అమానవీయ దాడులను తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం

హుజూర్ నగర్ అక్టోబర్ 8 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలో శ్రీనగర్ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రం-8 ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, చిరుధాన్యాలు, పోషకాహారం పై అవగాహన కల్పించారు. బాలింతలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని మరియు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరు తగిలిన జాగ్రత్తలు తీసుకుంటేనే పిల్లలు ఆరోగ్యం పంతులుగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏసీడీపీఓ లిఖిత సూపర్వైజర్ సోవమ్మ అంగన్వాడి



టీచర్ షహజాది బేగం ఏఎన్ఎం లలిత ఆయమ్మ పద్మ ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు డిజిటల్ లెర్నింగ్ తో విద్యార్థులకు బోధన చేయాలి

**- మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్**

హుజూర్ నగర్ అక్టోబర్ 8 నిజం చెపుతాం న్యూస్ స్థానిక శ్రీ గురుకులం పాఠశాల హుజూర్నగర్ నందు హుజూర్నగర్ డివిజన్ గణిత మరియు భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ బోధనపై శిక్షణ కార్యక్రమం మండల విద్యాధికారి భూక్య సైదా నాయక అధ్యక్షతన మూడు రోజులపాటు శిక్షణ ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఇప్పటి పరిస్థితికి అనుగుణంగా విద్యార్థులకు డిజిటల్ బోధనతో అభ్యసన కార్యక్రమాన్ని అందించాలని సూచించారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా మెరుగుపరుచుకుని అభ్యసనలో మరియు బోధనలో వినియోగించాలని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాస రెడ్డి రిసోర్స్ పర్సన్లు షేక్ జాఫర్ సిఆర్పిలు సైదులు బ్రహ్మం మరియు హుజూర్నగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పాలస్తీనా పై ఇజ్రాయెల్ దాడులను ఖండిద్దాం

**- సిపిఐ యంఎల్ న్యూడేమోక్రాసి డిమాండ్**

గరిడేపల్లి అక్టోబర్ 8 (నిజం చెపుతాం) బుధవారం రోజు వెలిదండ గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పాలస్తీనా పై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి మేకల కనకారావులు పాల్గొని మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పాలస్తీనా పై ఇజ్రాయిల్ జరుపుతున్నటువంటి దాడులు దుర్మార్గమైనవని అన్నారు పసి పిల్లలను మహిళలను అమాయక ప్రజలను విచక్షణారహితంగా చంపుతూ అనేకమందిని క్షతగాత్రులను చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వారు దిక్కు తోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని, ఇజ్రాయిల్ ప్రభుత్వం సామ్రాజ్యవాద దేశం అమెరికా అండదండలతో గాజాలో నరమేధం సృష్టిస్తుందని అన్నారు. ప్రపంచ దేశాల ప్రజలు ఈ దారుణ మారణ హోమాన్ని ఖండిస్తూ పెద్ద ఎత్తున పాలస్తీనాకు మద్దతుగా ఇజ్రాయెల్ కు వ్యతిరేకంగా నిరసన తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు.





ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్, అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగేష్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకుడు కామల్ల శ్రీను, పెద్ద సాంబయ్య, సిహెచ్ పర్వతాలు, చింతమల్ల అంజయ్య, మాజీ సర్పంచ్ మా శెట్టి అంజయ్య, సిహెచ్ లక్ష్మయ్య, గండు రాంబాబు, గండు నాగేష్, శ్యాంకూరి వెంకటి, జిలకర ముత్తయ్య, నెమ్మది బిక్షం, తాళ్లూరు సూర్యం, పోటు మంగమ్మ, గండు చంద్రకళ, వల్లభదాసు వెంకటమ్మ, రేణుక, ఎల్లమ్మ, మల్లమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజం టీబీ ముక్త్‌గా భారత లక్ష్యం

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 8 నిజం చెపుతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం లింగగిరి టీవీ భారత్ అభినయ కార్యక్రమంలో భాగంగా ఈరోజు లింగగిరి గ్రామపంచాయతీ కార్యాలయం నందు చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా మండల వైద్య అధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ 2025 డిసెంబర్ నాటికి దేశం మొత్తం క్షయ వ్యాధి రహితంగా మార్చటం టీవీ ముక్త్ భారత్ లక్ష్యం అని తెలియజేసినారు రెండు వారాలకు మించి దగ్గు బరువు కోల్పోవడం తేమడలో రక్తజీరాలు రాత్రి వేళలో జ్వరం ఉన్నట్లయితే టీవీ గా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరినారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీవీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేయటం జరుగుతుందని తెలిపినారు ఈరోజు ఎక్సర శిబిరంలో 147 మందికి పరీక్షలు నిర్వహించినట్లు



తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ పిహెచ్ఎన్ నూర్జహాన్ బేగం టిబి కోఆర్డినేటర్ ప్రసాద్ మాధవరెడ్డి ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ ఉదయగిరి శ్రీనివాస్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత అలివేలుమంగ ప్రశాంత్ గ్రామ కార్యదర్శి సోహెల్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ వాసవి లెజెండ్ ఆధ్వర్యంలో అలాయ్ బలై కార్యక్రమం







హుజూర్ నగర్ అక్టోబర్ 8 నిజం చెపుతాం న్యూస్ వాసవి క్లబ్ %ఌ% వాసవి వనిత క్లబ్ లెజెండ్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో వర్తక సంఘం బిల్డింగు లో 08/10/2025 అలాయ్ బలాయ్ కార్యక్రమం %ఌ% పూర్వ అధ్యక్షులు లకు సన్మానము %ఌ% పోలిశెట్టి వెంకటేశ్వర్లు గారు పుట్టినరోజు వేడుకలు ఫ్రూట్ కట్టింగ్ జరిగినది కోదాడ సెనగపల్లి రాధాకృష్ణ అనాథ ఆశ్రమంలో ఒకరోజు అన్నదాన నిమిత్తం 5000/- ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వంగవీటి గురుమూర్తి ఐపీసీ వంగవీటి లోకేష్ ఆర్ సి పైడిమర్రి సతీష్ జెడ్ సి రామ నరేష్ పూర్వ అధ్యక్షులు పెండాల నాగరాజు ఓరుగంటి నాగేశ్వరరావు పోలిశెట్టి వెంకటేశ్వర్లు అడ్డగిరి రవి పుట్టుమత్తు సోమలక్ష్మి వంకాయల పద్మావతి కాశం సుభాషిని వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవళిక హరీష్ కోశాధికారి కొండా లీల రమేష్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు పేరూరి అశోక్ గారు వర్తక సంఘం అధ్యక్షుడు నీరుమల్ల అయ్యప్ప గారు దాస నాగేశ్వరావు గారు మట్టపల్లి శ్రీమన్నారాయణ గారు చిలంచెర్ల గీతా ఆనంద్ బూరుగు శ్రీనివాసరావు సతీష్ దయాకర్ నాని గోపి పురుషోత్తం నరసింహారావు చల్లా నిత్యశ్రీ సోమిశెట్టి స్రవంతి సురేష్ పద్మావతి ఈశ్వరమ్మ వరలక్ష్మి లక్ష్మి మనుషా, అపర్ణ ,భరణి, మౌనిక అరుణ రాజేశ్వరి వెంకటలక్ష్మి మణి ఉమా కుమారి మాధవి నాగరూపేష్ తదితరులు అనేక మంది పాల్గొన్నారు

# గోల్కొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం దుకాణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం...

గండిపేట్, అక్టోబర్ 8 (నిజం చెపుతాం): గోల్కొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2025-2027 సంవత్సరానికి గాను మద్యం షాపుల నిర్వహణకు లైసెన్స్ పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గోల్కొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సి హెచ్. శ్రావణి ఒక ప్రకటనలో తెలిపారు. రిటైల్ మద్యం షాపుల నిర్వహణకు 2025 డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు నడిపించుకోవడానికి కొత్త లైసెన్సులను పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 21 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు కలిగిన వారు ఎవరైనా ఆసక్తి కలవారు మూడు లక్షల రూపాయలు (నాన్ రిఫండబుల్) చెల్లించి ఈ నెల18 వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. షాపు కేటాయింపు పొందిన వారికి లైసెన్సు రెండేళ్ల పాటు చెల్లుబాటు అవుతుందన్నారు. మద్యం దుకాణాల కోసం తమ దరఖాస్తులను సంబంధిత డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ మరియు కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, తెలంగాణ రాష్ట్రం కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందనీ తెలిపారు.

హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన మద్యం దుకాణాల దరఖాస్తులు నాంపల్లిలోని అబ్కారీ భవన్ లో ఐదవ అంతస్తులో స్వీకరించబడతాయి.

# రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అసభ్య పదజాలంతో మాట్లాడిన పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి..

**- క్షమాపణలు చెప్పేంతవరకు ఎమ్మార్పీఎస్.. పొన్నం ప్రభాకర్ ను నీడలా వెంటాడుతాం ఖబర్దార్**

**- ఆకలినైనా భరిస్తాం కాని. మా మాదిగ జాతి ఆత్మగౌరవం మీద దెబ్బ కొడితే ఎవరినైనా వదిలిపెట్టం**

**- ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు..**

అదిలాబాద్ అక్టోబర్ 08,(నిజం చెపుతాం ఆ) గత రెండు రోజుల క్రితం హైదరాబాదులో జూబ్లీహిల్స్ లో ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు "దున్నపోతు తో" సంబోధిస్తూ మాట్లాడడం అత్యంత బాధాకరం దీనిని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తీవ్రంగా ఖండిస్తున్నాం..ఈ విధంగా అసభ్యంగా దూషించడం పొన్నం ప్రభాకర్ అహంకారానికి వికృత చిలిపి చేష్టలు దళిత బహుజన వర్గాల పట్ల ఈ వాక్యాలు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయి బహుజన వర్గాల నుంచి ఎదిగిన నేతలు ఈ స్థాయిలో మాట్లాడడం యావత్ మాదిగల ఆత్మగౌరవం మీద దాడి ముమ్మాటికి చేయడమే గనుక తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం, అదే సందర్భంలో





పక్కనే ఉన్న సహచర మంత్రి దళితుడైన వివేక్ వెంకటస్వామి ఈ అంశాన్ని ఖండించకుండా సమర్థించినట్టుగా ఉండడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం. పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పకపోతే రేపటినుండి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యచరణలో భాగంగా తగిన మూల్యం రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు, మొదలుకొని ముఖ్యమంత్రి వరకు ప్రభుత్వమే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము.. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నవారు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శులు గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, పసుల వేణు మాదిగ, రూరల్ మండల అధ్యక్షులు దర్శనాల పోచన్న మాదిగ, తాళ్ల పెల్లి పోచన్న మాదిగ, దాసరి రాజు మాదిగ, బట్టు అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వైస్ ఎంపీపీ రఘు ముచ్చ కుటుంబ సభ్యులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్

తంసి అక్టోబర్ 08, నిజం చెపుతాం) మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన మండల మాజీ వైస్ ఎంపీపీ రఘు రేఖ ముచ్చ నాన్నమ్మ ఇటీవలే స్వర్గీయులైరూ విషయం తెలుసుకున్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే శ అనిల్ జాదవ్ నిన్న వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరితో పాటు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



# బురద మయంగా మారిన రోడ్డు మార్గం

నేరడిగొండ అక్టోబర్ 08(నిజం చెపుతాం) బోథ్ మండలం లోని సొంగ్వి గ్రామపంచాయతీలో గల సొగ్వి మరియు రాంనగర్ వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా బురద మాయంగా మారింది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపు కౌఠ గ్రామం నుండి 5 ఐదు కిలోమీటర్ల పొడవు గల ఈ రోడ్డు పూర్తిగా బురదమయం కావడంతో ద్విచక్ర వాహనాలు కూడా నడవలేని పరిస్థితి ఉందని. ఊరిలోకి స్కూలు బస్సులు, ఆటోలు, కూడా రాకపోవడంతో విద్యార్థులు రోజు (5 )కిలోమీటర్లు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉంది. గ్రామస్తులు మాట్లాడుతూ గర్భిణీలు ఆసుపత్రికి వెళ్ళాలి అంటే ఎమర్జెన్సీ ఉంటే అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి అని గత మూడు నెలలుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో తీవ్ర ఇబ్బంది. ఉందని వారు పడుతున్న బాధలు చెప్పుకొచ్చారు. అధికారులకు, నాయకులకు ఎలక్షన్లు వస్తేనే



మా అవసరం ఉంటుంది. అని మళ్ళీ మమ్మల్ని మా గ్రామాన్ని మర్చిపోతున్నారు. అని మా ఇబ్బందిని అర్థం చేసుకోవడం లేదని వారు పడే బాధని చెప్పుకొచ్చారు. ఇకనైనా అధికారులు నాయకులు స్పందించి. రోడ్డు మార్గానికి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు..

**- .బజహరత్నూర్ మండలంలోని డిగ్నూర్,గిర్నూర్,బోస్రా, గంగాపూర్,గ్రామానికి చెందిన దాదాపు 30 మంది ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు**

ఇచ్చోడ అక్టోబర్ 08,(నిజం చెపుతాం)నేరడిగొండ పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బజార్హత్నూర్ మండలంలోని డిగ్నూర్, గిర్నూర్, బోస్రా, గంగాపూర్, గ్రామానికి చెందిన దాదాపు 30 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే , ఆడే గజేందర్ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంగ్మేమ పథకాలు పేదవారికి చేరుతున్నాయి అని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు... చేరిన వారిలో సురేఖరాథోడ్ , ప్రకాష్ రాథోడ్ గొల్లనాగునర్సయ్య కొమురంరాము ,అదుముల నగేష్ , అడెల్లు, శేషారావు సంతోష్, బాలాజీ ,సంజు ,శేషరావు , కృష్ణ, రాంజీ పటేల్ , మంతుపటేల్, శశికాంత్ , వినోద్ , నాగనాథ్ పటేల్ దాదాపు 30 మంది చేరారు ఈ



సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి రేవంతన్న నాయకత్వంలో పనిచేయాలని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా ముందు కెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, నేరడిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడే వసంతరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి , పాక్స్ డైరెక్టర్ గవ్వలరాజు, జాదవ్ గణేష్, రాథోడ్ రమేష్ ,రామకిషన్, మల్లెపూల నారాయణ, గవ్వల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెళ్లి రావమ్మ బతుకమ్మ మల్లచ్చే ఏడు రావమ్మ

నేరడిగొండ అక్టోబర్ 08(నిజం చెపుతాం) నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామం లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నలు పెద్దలు ఊరువాడ ఏకమై ఒకే చోట చేరి బతుకమ్మను తీరొక్క పూలతో పేరుస్తూ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. నియమనిష్టలతో ఉపవాసాలు ఉండి.బతుకమ్మను పేర్చి పూలతో సుందరంగా తీర్చిదిద్ది ఆడబిడ్డలు అందరూ ఒకే చోట చేరి బతుకమ్మలను ఎత్తుకొని ఊరివాడల గుండా బతుకమ్మలను ఊరేగిస్తూ ఆడబిడ్డలు చిన్నలు పెద్దలు , నృత్యాలు చేస్తూ బతుకమ్మ వెళ్లి రావమ్మా మల్లచ్చే ఏడు రావమ్మా అంటూ పాటలు పాడుతూ ఊరు శివారులో గల వాగులో వదిలి



సాగనంపారు. ఇందులో మహిళలు వృద్ధులు పెద్దలు చిన్నలు పాల్గొన్నారు.

# మెడికల్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం!!

జన్నారం,అక్టోబర్ 08,(నిజం చెపుతాం న్యూస్) ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో మంచిర్యాల జిల్లా గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామానికి చెందిన సులువ రాజేందర్ కూతురు సులువ అభినయ ను బుధవారం కామన్ పల్లి గ్రామ హైస్కూల్ ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన సులువ అభినయ అత్యుత్తమ వైద్య విద్య సీట్‌ను పట్టుదలతో సీటు సంపాదించడం ఎంతో గర్వకారణమని అన్నారు.అభినయ ను ఆదర్శంగా తీసుకొని గ్రామ విద్యార్థులు మరింత ముందుకు సాగాలని ఉపాధ్యాయులు సూచించారు.పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించి ఉత్తమ డాక్టర్‌గా రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావలన్నారు.కోర్సును పూర్తిచేసి డాక్టర్ గా పేద ప్రజలకు



మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉపాధ్యాయులు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాదావత్ ప్రకాష్ నాయక్,రవి నాయక్,పాండురంగ,సంధ్యారాణి,అనుపమ తదితరులు పాల్గొన్నారు.

# నకాల వాడలో ఘనంగా సన్మానించిన మహిళలు

బోథ్ అక్టోబర్ 08,(నిజం చెపుతాం) మండల కేంద్రంలోని బదిలీగా వచ్చిన కడదారపు భాస్కర్ సిసిని నాకల వాడ గ్రామంలో మహిళా సంఘం సభ్యురాలందరు కలిసి క్లస్టర్ క్లోఆర్డినేటర్ కడదారపు భాస్కర్ సిసిని బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వా టీచర్, మహిళా సంఘం అధ్యక్షురాలు, కోశాధికారి, కార్యదర్శిలు, మరియు మహిళా సంఘం సభ్యులు, గ్రామ సర్పంచ్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,అక్టోబర్ 08,(నిజం చెపుతాం న్యూస్)
జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పు శ్రీను ప్రమాదవశాత్తు చేయి ఫ్యాక్చర్ అయ్యి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ రోటిగూడలోని వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు.మరియు జన్నారం మండల సీనియర్ నాయకులు కమ్ముల విజయ్ ధర్మ తల్లి ఇటీవలే అనారోగ్య రిత్యా చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా తపాల్ పూర్ లోని వారి నివాసానికి వెళ్లి వారి తల్లిని పరామర్శించారు.మరియు జన్నారం మండల మహిళ నాయకురాలు తపాల్ పూర్ గ్రామ వాస్తవ్యులు సుశీల తల్లి కాలుకి శాస్త్రచికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి సుశీల తల్లిని పరామర్శించారు.వారి వెంట తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# కొమురం భీం గొప్ప పోరాట యోధుడు

ఇచ్చోడ అక్టోబర్ 08.(నిజం చెపుతాం) :ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ గ్రామంలో ఆదివాసి గిరిజన ప్రజలు మన్యం వీరుడు కొమరం భీమ్ వర్ధంతిని బుదవారం ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయి సెంటర్ సార్మెడి పేందూర్ సుంగు, ఉప సార్మెడి అర్క సెడ్మరావ్, కొమురం భీం కమిటీ అధ్యక్షులు కుంరం గణపతి, నైతం మనిక్ రావ్, బైరి లచ్చన్న, సిడాం రాంపల్కు, కోడప రామరావ్, కనక సితారం, చిక్రం లక్ష్మన్, మడావి గంగారాం, కోట్నక్ సూర్యబాన్, ఆత్రం బాపూరావు, ఆత్రం యదోరావ్, చిక్రం జంగు, తోడసం భీంరావు, చిక్రం చందు, కుంరం బారిక్ రావ్, తోడసం అమృత్ రావ్, చిక్రం



అచంత్ రావు, ఆత్రం కిషన్, పేందూర్ సుదాకర్, ఆత్రం నగేష్, తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు

లోకేశ్వరం, అక్టోబర్ 08 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండల కేంద్రం లోని మామిడి పాపేశ్వర్, లక్ష్మణ్ ల తల్లి గంగవ్వ చనిపోయిన విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్, బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్ వారిని పరామర్శించారు.వారి వెంట బి ఆర్ ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు బండి ప్రశాంత్, అనిల్, సందీప్, నందుపటేల్, సాయినాథ్ లు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం.

మునుగోడు అక్టోబర్ 08 నిజం న్యూస్): మునుగోడు మండల పరిధిలోని జమస్థాన్ పల్లి గ్రామంలో గత నెల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన అందుగుల కుశ కుటుంబానికి డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి 10వేలు ఆర్థిక



సహాయం అందజేశారు. బుధవారం ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్దలు కలిసి వారితో కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి, నాయకులు జాజుల స్వామి గౌడ్, జాజుల శంకర్,జీనుకుంట్ల ముత్యాలు, అందుగుల యాదయ్య, జాజుల రవి, తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకునిర్మల్ నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జట్ల ఎంపిక

అక్టోబర్ 8( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (%ూ+ఖీ%) ఆధ్వర్యంలో నిర్మల్ యన్.టి.ఆర్. మినీ స్టేడియంలో అండర్ - 17 బాల బాలికల జోనల్ స్థాయి బాక్సింగ్ క్రీడా ఎంపిక పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున పాల్గొనే జట్టును ఎంపిక చేశారు.ఎంపికైన క్రీడాకారులు హన్మకొండలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ విషయాన్ని ఎస్.జి.ఎఫ్. సెక్రెటరీ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న, డి.వై.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రీడా సంరంభంలో కోచ్‌లు ఎం. శేఖర్, రాజేష్, సి.హెచ్. స్వామీ, క్రీడల కన్వీనర్ ఎన్. సత్తయ్య పీడీ మంజులపూర్, భూమన్న పీడీ కస్బ,



కిషోర్ ఎన్.ఎస్.ఏ, శివానంద్, శ్రీధర్తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీ కి వ్యతిరేకంగ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

అక్టోబర్ 8 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) బీజేపీ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తోందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్మల్ నియోజకవర్గంలోని దిలావర్పూర్, సారంగాపూర్, లక్ష్మణచందా, మామడ మండలంలో ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గతంలో ఓట్లను అపహరించాయని, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో వ్యత్యాసం ఉందని చెప్పారు. ప్రజలందరు మాకెందుకు అనుకుంటే బీజేపీ ప్రభుత్వం ఈసీతో కలిసి మన ఓట్లను చోరీ చేస్తున్నదని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం, ఈసీ సరైన సమాధానం చెప్పలేదని వారు మండిపడ్డారు. ఓటు చోరీలు, ఈసీ పాక్షిక వైఖరికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ స్వరం కలిపి పోరాటం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెర్ కమిటీ



చైర్మన్ లు సోమా భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది,మండల పార్టీ అధ్యక్షులు తక్కల విద్యాసాగర్ రెడ్డి, బొల్లోజీ నర్సయ్య, వొద్నలా రాజేశ్వర్, బుజంగా శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఏఎంసి లు దేవేందర్ రెడ్డి,చించొలి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దశరథ్ రాజేశ్వర్, మషీర్, సత్యపాల్ రెడ్డి, ముత్యం రెడ్డి, లక్కడి శంకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, ఈటల శ్రీనివాస్, రఫీ , జైసింగ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మీడియా సెంటర్ (ఎంసిఎంసి) ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష

అక్టోబర్ 8 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఎన్నికల వార్తలపై నిఘా పెట్టాలని సూచనలు.స్థానిక సంస్థల ఎన్నికలలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ (ఎంసిఎంసి)ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన కలెక్టర్, అనంతరం అధికారులతో మాట్లాడుతూ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి వార్తపై



నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా వచ్చే వార్తలు లేదా ప్రచారాలు ఏవైనా గమనించిన వెంటనే వాటి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, వాస్తవాధారిత వార్తల ప్రచారంతో ప్రజల్లో విశ్వాసం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం, అపోహలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీపీఆర్వో విష్ణువర్ధన్, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విడిసి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 08 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా మండల్ దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో మంగళవారం విడిసి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఊరు వాడ ఒక్కటే చిన్న పెద్ద తేడా లేకుండా డీజే పాటలతో కోలాటాలతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆనందంతో చిందులేస్తూ కాల్వ గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వెళ్లి రావమ్మా అని బతుకమ్మ సంబరాలు





నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో వి డి సి చైర్మన్ మహారాజు లింగన్న వైస్ చైర్మన్ ఆమేడ రామిరెడ్డి క్యాషియర్ నరేష్ వి డి సి సభ్యులు తదితరులు పాల్గొని బతుకమ్మని సాగనంపారు

# కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ అక్టోబర్ 08(నిజం చెపుతాం) బజార్ హత్నూర్ మండలంలోని కాండ్లి గ్రామానికి చెందిన జాదవ్ సుభాష్ నాయక్ మరియు జాదవ్ వైష్ణవి, ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న సమక్షంలో దాదాపు 100 మందితో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో సిడాం వికాస్, జాదవ్ రాజు, రాథోడ్ ఇందల్ సింగ్, రాథోడ్ శ్రీరామ్, అర్వింద్, జాదవ్ ప్రేమ్సింగ్ గార్లతో గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు జోగు రామన్న మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామస్తులు ముఖ్యఅతిథులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాదవ్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ ప్రతీ గ్రామం అభివృద్ధి



చెందాలంటే కేవలం అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరమని అన్నారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రతీ సీటు గెలవబోతున్నామని అన్నారు. ఏ పల్లెకు వెళ్లిన సారె కావాలి, మళ్ళీ కారే రావాలి అంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతిరత్నాలు కంటే రెట్టింపు నవ్వులు



ప్రియదర్శి, నిహారిక ఎన్ఎమ్, విష్ణు ఓఐ, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం 'మిత్ర మండలి'. ఈ సినిమాతో విజయేందర్ ఎస్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. కళ్యాణ్ మంతిన, భానుప్రతాప, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ సినిమా అక్టోబర్ 16న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో టీమ్ ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఈవెంట్‌లో ప్రియదర్శి మాట్లాడుతూ.. "ఈ సినిమాతో 'జాతిరత్నాలు' కంటే రెట్టింపు నవ్వులు పంచి, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇవ్వబోతున్నాం" అన్నారు. నిహారిక మాట్లాడుతూ.. "కథ వినగానే నాకు సరిగ్గా సరిపోతుంది అనుకున్నా. నా పాత్రకు చాలా ప్రాధాన్యం ఉంటుంది" అని చెప్పారు. చిత్ర సమర్పకుడు బన్నీవాస్ మాట్లాడుతూ.. "మిత్ర మండలి' చాలా మంచి కథ. అందరినీ నవ్విస్తుంది" అన్నారు.

# అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం అది

ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న చిత్రం 'థామ్మా'. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ సినిమా రొమాంటిక్ సినిమా ఇది. కొన్ని అతీంద్రియ శక్తులతో కూడిన ప్రేమే ముఖ్య కథాంశంగా తెరకెక్కిస్తున్న ఈ వినోదాత్మక చిత్రం అక్టోబర్ 21న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీమ్ ఈ సినిమా నుంచి ఇటీవల విడుదల చేసిన 'నువ్వు నా సొంతమా..' అంటూ సాగే పాటను విడుదల చేసింది. ఈ గీతంలో రష్మిక తన అందచందాలతో ఆకర్షించడమే కాకుండా డ్యాన్స్ మూమెంట్స్‌తో కట్టిపడేస్తోంది. అయితే, ఈ పాట విశేషాలను రష్మిక తాజాగా సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది. కొన్ని సాంగ్ స్టిల్స్‌ను కూడా షేర్ చేసింది. విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం అంటూ వస్తున్న వార్తలతో ఇప్పటికే ట్రెండింగ్‌లో ఉన్న రష్మిక తాజాగా చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. "మేము దాదాపు 12 రోజుల పాటు ఓ అందమైన ప్రదేశంలో థామ్మా చిత్రీకరణ జరిపాం.

# కార్తీక్.. స్మార్ట్ బాయ్!



నాగశౌర్య హీరోగా నటిస్తున్న పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. నూతన దర్శకుడు రామ్ దేసినా (రమేశ్) దర్శకత్వంలో శ్రీవైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. విధి కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో సముద్ర ఖని, నరేశ్ వీకే, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, చమక్ చంద్ర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తాజాగా మేకర్స్ ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌లో నాగశౌర్య రగ్గడ్, ఇంటెన్స్ స్టైలిష్ అవతార్‌లో కనిపించాడు. 'నువ్వు బ్యాడ్‌బాయ్ అని చెప్పారు.. కానీ స్మార్ట్ బాయ్‌లా ఉన్నావ్..', 'మీరొచ్చింది నాకోసమేమో అని తెలుసుకొని కొడదామనుకున్నా.. కాదని తెలిసిందిగా.. కొట్టి తెలుసుకుంటా..' అంటూ సాగే డైలాగులు నాగశౌర్య మాస్ యాక్షన్ అవతార్‌ను ఆవిష్కరించేలా ఉన్నాయి.



# మోహన్‌లాల్‌కు ఆర్మీ పురస్కారం

ప్రముఖ సినీ నటుడు మోహన్‌లాల్ ఇటీవల దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆయనకు ఇప్పుడు మరో అరుదైన గౌరవం దక్కింది. భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది చేతుల మీదుగా 'సీవోఏఎస్ కమెండేషన్' కార్డు (ఆర్మీలో విశిష్ట సేవలు అందించిన వారికి ఇచ్చే పురస్కారం)ను మోహన్‌లాల్ అందుకున్నారు. ఓ లెఫ్టినెంట్ కల్నల్‌గా ఈ అవార్డును అందుకోవటం గర్వంగా ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఉపేంద్ర ద్వివేది, ఆర్మీకి, టెరిటోరియల్ ఆర్మీకి ధన్యవాదాలు తెలిపారు. మోహన్‌లాల్ 2009 నుంచి టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్‌గా ఉన్నారు.

# ఆ ఘటనల ప్రేరణతో కానిస్టేబుల్ తీశాం

"2007లో ఇదే నెలలో నేను నటించిన తొలిచిత్రం 'హ్యాపీడేస్' విడుదలై, నా కెరీర్‌నే మలుపు తిప్పింది. నా జీవితంలో అక్టోబర్ గుర్తుండిపోయింది. ఇప్పుడు ఈ సినిమా కూడా ఇదే నెల లో విడుదలవుతుండటంతో ఆ రోజులు గుర్తుకొస్తున్నాయి" అని హీరో వరుణ్‌సందేశ్ అన్నారు. వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా నటించిన చిత్రం 'కానిస్టేబుల్'. ఆర్యన్ సుభాన్ ఎస్‌కే దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 10న విడుదలవు తున్న సందర్భంగా మూవీటీమ్ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా వరుణ్ సందేశ్ మాట్లాడుతూ.. "సమాజంలో జరుగుతున్న అంశాల ప్రేరణతో మలిచిన చిత్రం ఇది" అన్నారు. దర్శకుడు ఆర్యన్ మాట్లాడుతూ.. "ట్రైలర్, పాటలకు వచ్చిన స్పందన సినిమా పట్ల మా నమ్మకాన్ని పెంచింది" అని చెప్పారు. "ఒక అమ్మాయికి అవమానం జరిగితే దాని పరిణామాలు ఎలా ఉంటాయి అన్న అంశాన్ని ఈ సినిమాలో చూపించాం. అమ్మాయిలు, తల్లిదండ్రులు తప్పకుండా చూడాల్సిన చిత్రమిది" అని నిర్మాత జగదీశ్ తెలిపారు. ఈ వేడుకలో



యువ హీరోలు అర్జున్, కార్తీక్‌రాజు, విశ్వ కార్తికేయ, చిత్రబృందం పాల్గొన్నా

# కబడ్డీ ఆటగాళ్ల కథే బల్టీ



కబడ్డీ ఆట నేపథ్యంలో రాజకీయాలు, గ్యాంగ్‌స్టర్ కథలతో కలిపి వైవిధ్యంగా రూపొందిన ద్విభాషా చిత్రం 'బల్టీ'. ఇందులో షేన్ నిగమ్, ప్రీతి అస్రానీ, శాంతను భాగ్యరాజ్, సెల్వరాఘవన్‌తోపాటు 'ప్రేమమ్' డైరెక్టర్ ఆల్ఫాన్స్ పుదిరన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఉన్ని శివలింగం దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం తమిళ, మలయాళ భాషల్లో విడుదలై, ప్రేక్షకుల విశేషాదరణ పొందింది. ఇప్పుడీ సినిమా ఎల్మా పిక్చర్స్ ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నెల 10న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఎల్మా పిక్చర్స్ సంస్థ అధినేత ఎన్ ఎథిల్ రాజ్ మాట్లాడుతూ.. "తమిళనాడు, కేరళ సరిహద్దులో ఉన్న వెలంపాళయంలో జరిగే ఔట్‌అండ్‌ఔట్ రా రస్టిక్ విలేజ్ డ్రామాగా ఉంటుందీ సినిమా.